కుటుంబ కలహాలతో తల్లిని గెంటేసిన కొడుకు కౌన్సెలింగ్ చేసిన పోలీసులు

మల్కాజిగిరి, మే 20: మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో కుటుంబ కలహాలతో తల్లిని ఇంటి నుంచి కొడుకు గెంటేసిన సంఘటన మల్కాజిగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై మల్లయ్య కథనం ప్రకారం... మౌలాలి భరత్‌నగర్‌కు చెందిన శ్రీకాంత్ ప్రైవేటు జాబ్ చేస్తుంటాడు. కుటుంబంలో తరచూ ఆర్థిక, కుటుంబ విషయాలపై గొడవలు జరగుతున్నాయి. సోమవారం మరోసారి గొడవలు జరగడంతో కొడుకు శ్రీకాంత్ తల్లి సత్యవతిని ఇంట్లో నుంచి బయటకు వెళ్లగొట్టి గేటుకు తాళం వేశాడు. తల్లి ఎండకు తాళలేక కొడుకా గేటు తెరువు, ఎండకొడుతుంది.. దూపైతుంది అంటు ఆర్థనాలు చేయడంతో కొడుక్కు కనికరం రాలేదు. అంతలోగా స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు వచ్చి కుటుంబ సభ్యులకు కౌన్సెలింగ్ చేయడంతో సమస్య కొలిక్కి వచ్చిందని ఎస్సై మల్లయ్య తెలిపారు.

పలు చోట్ల నేడు విద్యుత్ సరఫరా బంద్

కాప్రా, మే 20: సైనిక్‌పురి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధి 11 కేవీ విజయపురి ఫీడర్, 11కేవీ సైనిక్‌పురి సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లకొమ్మల తొలగింపు పనుల వల్ల మంగళవారం ఉదయం 9 నుంచి 10.30 గంటలవరకు విద్యుత్ సరఫరా ఉండదని దీని వల్ల విజయపురి, రుక్మిణిపురి, అయోధ్యనగర్, సైనిక్‌పురి ఈ సెక్టార్, ఏఎస్‌రావునగర్ మెయిన్ రోడ్, పొలోమి దవాఖాన పరిధిలో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ నరేందర్ తెలిపారు. అలాగే 11కేవీ సైనిక్‌పురి ఫీడర్ పరిధిలోని సైనిక్‌పురి ఏఎఫ్ ఓసీహెచ్ఎస్, వాయుపురి, సైనిక్‌పురి క్రాస్ రోడ్డు పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు ట్రీక టింగ్ పనుల కోసం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు వివరించారు.

ఉప్పల్‌లో....

ఉప్పల్ భగాయత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్‌లైన్లలో మెయింటెనెన్స్ పనులు ఉన్నందు వల్ల మంగళవారం ఉదయం 9 నుంచి 10.30 గంటల వరకు 11కేవీ విజయపురి ఫీడర్ పరిధిలోని విజయపురి కాలనీ, సాయిరాం కాలనీ, సాయిబాబా కాలనీ, హెచ్ఎండీఏ లే అవుట్, ఆరేంజ్ రియాలిటీ, బొప్పన చెరువు గుడి లేన్, సృజన స్కూల్ లేన్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండద ఏఈ తెలిపారు. అలాగే 11కేవీ ఉప్పల్ ఫీడర్ పరిధిలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 12 గంటలవరకు రాఘవేంద్రనగర్, లక్ష్మారెడ్డినగర్, సూర్యనగర్, హనుమ సాయి నగర్, సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు ప్రాంతాల్లో , మధ్యాహ్నం 3 నుంచి 4.30 గంటల వరకు 11కేవీ హెచ్ఎండీఏ ఫీడర్ పరిధిలోని ఉప్పల్ భగాయత్, కాళభైరవ టెంపుల్ లేన్, టీఎన్ఆర్ లేన్, హెచ్ఎండీఏ లే అవుట్ ఏరియా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ కిరణ్‌కుమార్ తెలిపారు.

28న సర్వసభ్య సమావేశం

శామీర్‌పేట, మే 20 : మండల సర్వసభ్య సమావేశాన్ని జయప్రదం చేయాలని ఎంపీడీవో వత్సలాదేవి కోరారు. మూడుచింతలపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 28వ తేది ఉదయం 11 గంటలకు మూడుచింతలపల్లి గ్రామ పంచాయతీ సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, కో ఆప్షన్ సభ్యులు, అధికారులు సకాలంలో విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

కీసర, మే 20: కీసరగుట్టలోని బాలుర గురుకుల పాఠశాల కళాశాలలో అతిథి అధ్యాపకుల నియామకాలకు సంబంధించి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ మధునాదేవి ఒక ప్రకటనలో తెలిపారు. ఐదో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ఇంగ్లిష్ మీడియంలో బోధించాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకొనే అధ్యాపకులు సంబంధించి విద్యార్హతలు అనుభవం కల్గిన వారు ధ్రువీకరణ పత్రాలతో ఈనెల 27వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. తెలుగు, హిందీ, సంస్కృతం, ఆంగ్లం, గణితం, సామాన్య, భౌతిక, వృక్ష, జంతు, సాంఘిక శాస్త్రంలో పీజీ డిగ్రీ, బీఈడీ, తత్సమాన విద్యార్హతలు కలిగి ఉండాలని సూచించారు. వివరాలకు సెల్‌న ంబర్ 9866559681ను సంప్రదించాలని కోరారు.

సాకేత్ రోడ్డుపై ముంచెత్తిన మురుగు నీరు

చర్లపల్లి, మే 19 : చర్లపల్లి డివిజన్ పరిధిలోని చక్రీపురం నుంచి సాకేత్‌కు వెళ్లే రహదారిలో వర్షంతో మురుగునీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలాలో పుడిక తీత పనులు చేపట్టకపోవడంతో మురుగునీరు ప్రధాన రోడ్లపైకి చేరడంతో స్థానికులు, వాహనాదారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పదించి మురుగునీరును తొలగించి నాలాలో పుడికతీత పనులు చేపట్టాలని కోరుతున్నారు.

స్థానికులే రోడ్డును బాగు చేసుకున్నారు...

మేడ్చల్, మే 20: మేడ్చల్ పట్టణంలోని బాలాజీనగర్‌లో స్పీడ్ బ్రేకర్ వద్ద రోడ్డు ధ్వంసం కావడంతో స్థానికులే స్పందించి రోడ్డును బాగు చేసుకున్నారు. రోడ్డు ధ్వంసమై పెద్ద గుంత ఏర్పడటంతో వాహనదారులు ఇబ్బందిపడుతున్నారు. ఈ పరిస్థితిని అధికారులు పట్టించుకోవడంతో స్థానికులే రోడ్డు బాగు చేసుకోవడానికి ముందుకువచ్చారు. గుంత సీసీతో నింపి, మరమ్మతు చేశారు.

రోడ్డుపై మురుగు నీటి పరుగు

మేడ్చల్, మే 20: మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలో మురుగునీటి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. రోడ్డుపైనే మురుగు నీరు ప్రవహిస్తుండటంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. మున్సిపాలిటీ పరిధిలోని కేఎల్ఆర్ వెంచర్ కిందిభాగంలో ఉన్న100 ఫీట్ల రోడ్డుపై నుంచి డ్రైనేజీ ప్రవహిస్తుండటంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. పలు కాలనీలకు చెందిన వారు ఈ రోడ్డులో ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వేళల్లో వెళ్తారు. వారు డ్రైనేజీ నీటిలో నుంచే నడిచి వెళ్లాల్సి రావడంతో అసౌకర్యానికి గురవుతున్నారు. స్థానికంగా నివాసం ఉండే మురుగు నీటి వచ్చే దుర్వాసన, దోమలతో నిద్రలేని రాత్రులు గడపాల్సి వస్తుంది. మున్సిపాలిటీ అధికారులు స్పందించి, తగిన పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు.

మేడ్చల్‌లో రోడ్డుపైనే ప్రవహిస్తున్న మురుగు నీరు

28వేల ఎకరాల్లో పంటల సాగు

- వ్యవసాయ అధికారుల అంచనా
- ముందుగానే రుతు పవనాలు
- సాగుకు సన్నద్ధం అవుతున్న రైతులు

మేడ్చల్, మే 20: వచ్చే వానాకాలం రైతన్నకు ఆశాజనకంగా కన్పిస్తోంది. రుతు పవనాలు ముందుగా రానుండటం, వర్షపాతం సాధారణం కంటే ఎక్కువ ఉంటుందని వాతావరణ అధికారులు అంచనా వేస్తున్న క్రమంలో వ్యవసాయ అధికారులు గత ఏడాది కంటే సాగు విస్తీర్ణం పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.మేడ్చల్ వ్యవసాయ డివిజన్ పరిధిలో దాదాపు 28వేల ఎకరాల పై చిలుకు విస్తీర్ణంలో పంటలు సాగు చేసే అవకాశం ఉందని అంటున్నారు.

కాంటా పెట్టడంలో ఆలస్యం

పంట	సాధారణ సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)	గతేడాది సాగు	అంచనా సాగు
వరి	15066	17,880	18,900
మొక్కజొన్న	1269	236	250
మేత పంటలు	3998	2230	2250
పండ్లు	4111	4170	4170
కూరగాయలు	2803	1730	1820
కంది	689	42	50
జొన్న	170	10	25
పత్తి	433	110	130
ఇతర పంటలు	46	500	520
మొత్తం	**28,585**	**26908**	**28115**

రైతులు ఈ పాటికే సాధారణంగా సాగు సన్నద్ధం అవుతారు. అయితే అకాల వర్షాల కారణంగా డివిజన్ పరిధిలో పూర్తిగా వరి కోతలు చేపట్టలేదు. గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో సాగుమళ్లలో నీరు నిలిచాయి. దీంతో కోత మిషన్ ముందుకు సాగలేని పరిస్థితి ఉంది. వారం, పది రోజులు వర్షం కురవకుండా ఎండ ఉంటేనే కోతలు ముందుకు సాగుతాయి. దాదాపు 50 శాతం వరకు వరి కోత జరగలేదని రైతులు చెబుతున్నారు. అకాల వర్షాల కారణంగా వానాకాల సాగు పనులు ఆలస్యమయ్యే పరిస్థితులు కన్పిస్తున్నాయి. అంతేగాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద బ్యాగుల కోరత కూడా రైతులను వేధిస్తుంది.డబిల్‌పూర్ వ్యవసాయ సహకార సంఘం పరిధిలో కొనుగోలు కేంద్రా న్ని నూతన్‌కల్‌లో నిర్వహిస్తున్నారని, బ్యాగుల కోరతతో కాంటా పెట్టడంలో ఆలస్యం జరుగుతుందని ఒక రైతు తెలిపారు. కోతలు పూర్తయిన వారు మాత్రమే సాగు సన్నద్ధం అవుతున్నారు.

అదనంగా

1200 ఎకరాల్లో సాగు

మేడ్చల్ డివిజన్ పరిధిలో ప్రధానంగా వరి సాగు చేస్తున్నారు. గత కొన్నేండ్లుగా వర్షాలు బాగా కురుస్తుండటంతో రైతులు కూరగాయలు, ఇతరత్రా పంటల నుంచి వరివైపు మొగ్గ చూపుతున్నారు. వానాకాలం, యాసం గి రెండు పంట కాలాల్లోనూ వరి ఎక్కువ సాగు చేస్తున్నారు. వరి తర్వాత కంది, మొక్కజొన్న, పండ్లు, మేత పంటలు, కూరగాయలను సాగు చేస్తున్నారు. మొత్తం 28, 115 ఎకరాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయ అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే ఇది సాధారణం సాగు కంటే 470 ఎకరాల తక్కువ. కానీ గతంలో జరిగిన సాగు విస్తీర్ణ కంటే 1200 ఎకరాల ఎక్కువ. ఈ వానాకాలంలో వివిధ రకాల పంట సాగు విస్తీర్ణం అంచనా ఇలా ఉంది. కాగా పంటలు సాగు విస్తీర్ణణానికి అనుగుణంగా ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచితేనే ప్రతిపాదిత విస్తీర్ణం సాగు సాధ్యం అవుతుందని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు. ఆ మేరకు ప్రభుత్వం సిద్ధం కావాలని వారు కోరారు.

పచ్చిరొట్టె విత్తనాలు వేసుకోవాలి

వానాకాలం ఆశాజనకంగా ఉండనుంది. రైతులు భూ సారం పెంచుకొని, రసాయనిక ఎరువుల వాడకాన్ని తగ్గించడానికి పొలంలో పచ్చిరొట్టె విత్తనాలు సాగు చేసుకోవాలి. 25, 30 రోజుల్లో పంట రాగానే దుక్కిలో దున్నేస్తే భూసా రం బాగా పెరుగుతుంది. పంట ఉత్పత్తికి అవసరమైన అన్ని పోషకాలను ఇది భూమికి సమకూరుస్తుంది. రసాయనిక ఎరువుల అవసరం గణనీయంగా తగ్గుతుంది. ఇప్పటికే డివిజన్ పరిధిలో అన్ని వ్యవసాయ సహకార సంఘాల్లో పచ్చిరొట్టె విత్తనాలు అందుబాటులో ఉండగా, మేడ్చల్, పూడూ రు వ్యవసాయ సహకార సంఘాల్లో మంగళవారం నుంచి అందుబాటులోకి రానున్నాయి. రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలి. **-వెంకట్ రాంరెడ్డి, ఏడీఏ, మేడ్చల్**

వరదముంపు నివారణకు చర్యలు: ఎమ్మెల్యే

బోయిన్‌పల్లి క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డినికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, మే 20: వరదముంపు నివారణకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ షిర్డీ నగర్, కల్యాన్‌నగర్, సిఫిల్‌కాలనీలో బాక్స్ డ్రైన్‌లను నిర్మించి వరద ముప్పు నుంచి కాపాడాలని కోరుతూ ఎమ్మెల్యేకు నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ బాక్స్ డ్రైన్‌లు నిర్మించడం వల్ల వరదముంపు సమస్యను శాశ్వతంగా పరిష్కరించవచ్చన్నారు. కోడ్ ఉండడవల్ల నిర్మాణపనులకు ఆటంకం కలిగిందని అన్నారు. ప్రస్తుతం ఆగిన బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో షిర్డీనగర్ కాలనీ అధ్యక్షుడు రంజిత్‌కుమార్, ఉపాధ్యక్షుడు ఆనంద్‌గౌడ్, సంయుక్త కార్యదర్శి రాధా రాణి, ప్రసాద్‌రెడ్డి, సాయికిరణ్ గౌడ్, సూర్యకిరణ్ గౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా మాతృదినోత్సవం

ఉప్పల్, మే 20: బెటర్ లైఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోల్ ఇషా కన్వెన్షన్‌హాల్లో సోమవారం మాతృదినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న దివ్యాంగ మాతృమూర్తులకు ట్రస్టు తరపున చీరలు, నిత్యావసర సరుకులు అందజేసి సన్మానించారు. డాక్టర్ అభినవ్, సంధ్యారాణి, దివాకర్ అతిథులుగా విచ్చేసి దివ్యాంగ తల్లులతో మాటాల్డి ట్రస్ట్ తరపున సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి సహకరించిన ఉపేందర్, సురేష్, రమేష్, శశికుమార్‌లకు ట్రస్ట్ సభ్యులు బండి బాలరాజ్, శ్రీవల్లి, సువర్ణ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

మాతృదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాతృమూర్తులు

చిలుకూరులో ఎమ్మెల్యే పూజలు

మేడ్చల్ : మాజీ మంత్రి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి సోమవారం చిలుకూరు బాలాజీ ఆలయ స్వామి వారిని దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు చేశారు.

ఘనంగా మల్లన్నస్వామి కల్యాణం



కల్యాణోత్సవంలో పాల్గొని ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జవహర్‌నగర్, మే 20: జవహర్‌నగర్ కార్పొరేషన్ పరిధి అంబేద్కర్‌నగర్‌లోని శ్రీ మల్లికార్జునస్వామి యాదవ సంఘం కాలనీలో అధ్యక్షుడు కసరవేణి యాదగిరియాదవ్ ఆధ్వర్యంలో మల్లన్నస్వామి కల్యాణోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జవహర్‌నగర్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్‌యాదవ్ హాజరయ్యారు. అనంతరం మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం ఒగ్గుపూజారుల డోలువాయిద్యాల మధ్య వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింహాయాదవ్, వెంకటయ్యయాదవ్, సిద్ధులుయాదవ్, కాయిత రాజుయాదవ్, పెద్దాపురంయాదవ్, రమేష్ యాదవ్, రామరాజుయాదవ్, నరేష్‌యాదవ్, అశోక్‌యాదవ్, రాజుయాదవ్, కృష్ణయాదవ్, వినయ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవంలో పాల్గొన్న శ్రీకాంత్‌యాదవ్, యాదవసంఘం సభ్యులు

మల్లాపూర్‌లో బీరప్ప కామరతి కల్యాణం

మల్లాపూర్: పదేండ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనతో కురుమలకు మాజీ సీఎం కేసీఆర్ ఉన్నతస్థానం కల్పించారని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. మల్లాపూర్ కురుమసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన బీరప్ప కామరతి కల్యాణోత్సవానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కురుమల కోసం కేసీఆర్ బీరప్ప ఆలయాలు, ఫంక్షన్‌హాళ్లు, కులసంఘ భవనాలు నిర్మించి వారి అభివృద్ధికి కృషిచేశారని అన్నారు. బీరప్ప కామరతి కల్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నందుకు కురుమ కులస్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, ఆలయకమిటీ చైర్మన్ హమాలీ శ్రీనివాస్, మల్లేషం ఎమ్మెల్సీ, కురుమసంఘం రాష్ట్ర అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

మరింత సులభతరంగా ధ్రువ పత్రాల జారీ

సమావేశంలో పాల్గొన్న మీ సేవ కమిషనర్ రవి కిరణ్, కలెక్టర్ గౌతమ్

మేడ్చల్, మే 20 : మీ సేవల ద్వారా జారీ చేసే ధ్రువ పత్రాలను సులభతరంగా జారీ చేయడానికి అవసరమైన మార్పులు చేస్తున్నట్టు మీ సేవ కమిషనర్ రవి కిరణ్ అన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ హాల్‌లో ఏర్పాటు చేసిన మీ సేవ కమిషనర్ రవి కిరణ్, కలెక్టర్ గౌతమ్, అదనపు కలెక్టర్ ఛాంబర్ విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు. ప్రతి మండల పరిధిలోని మీ సేవ సేవ ద్వారా జారీ చేసిన వివిధ ధ్రువ పత్రాలు జారీ చేసే ప్రక్రియలో ఏర్పడుతున్న ఇబ్బందుల విషయంలో కొన్ని సమస్యలను తహసీల్దార్లు కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. మీ సేవ ద్వారా జారీ చేసే ధ్రువ పత్రాలు సులభతరంగా జారీ చేయడానికి మార్పులు, చేర్పులు చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌వో హరిప్రియ, మండల తాసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

చిన్నప్పటి నుంచే మార్షల్ ఆర్ట్స్ సాధన చేయాలి

బంగారు పతకాలు సాధించిన విద్యార్థులతో మాస్టర్ రమేశ్

జవహర్‌నగర్, మే 20: విద్యార్థులు చిన్నప్పటి నుంచే మార్షల్ ఆర్ట్స్‌ను సాధన చేయాలని రణ్‌వీర్ తైక్వాండో అకాడమీ మాస్టర్ రమేశ్ సూచించారు. ఈనెల 19న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ గోవా ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఇంటర్‌నేషనల్ ఓపెన్ ఇన్విటేషనల్ మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో జవహర్‌నగర్‌కు చెందిన విద్యార్థులు పాల్గొని బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ అంతర్జాతీయస్థాయి మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పాల్గొని బంగారు పతకాలు సాధించడం సంతోషంగా ఉందని అన్నారు. మార్షల్ ఆర్ట్స్ పోటీల్లో పల్గొన్న వైష్ణవి, అరుణ్‌తేజ్ ప్రత్యేక ప్రతిభను కనబర్చి 4 బంగారు పతకాలు సాధించారు. ఈ మేరకు పథకాలు సాధించిన విద్యార్థులను స్థానిక ప్రజలు అభినందించారు. ఛాంపియన్ షిప్ పోటీల్లో 17రాష్ట్రాలు, 5 దేశాల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు.

అలియాబాద్‌లో వైభవంగా కట్టమైసమ్మ జాతర



కట్టమైసమ్మ తల్లిని దర్శించుకుంటున్న గ్రామస్తులు

జాతరకు హాజరైన భక్తులు

శామీర్‌పేట, మే 20: కట్టమైసమ్మ జాతర అలియాబాద్ గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. మైసమ్మ తల్లి జాతరతో సోమవారం పెద్ద చెరువు కట్టపై పండగ వాతావరణం నెలకొంది. ఉదయం నుంచి రంగం, గావు, సర్వగంప, గంగతెప్పలతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలియాబాద్, శామీర్‌పేట గ్రామాలతో పాలు పలు ప్రాంతాల ప్రజలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ పెద్దలు నిర్వహించారు.

15 రోజులు కూచిపూడి వర్క్‌షాప్

కూచిపూడిలో మెళకువలు నేర్పుతున్న గురువు మంజుభార్గవి

కొండాపూర్, మే 20 : కూచిపూడి నృత్యంలో మెళకువలను నేర్పించేందుకు ప్రముఖ నాట్య గురువులు, శంకరాభరణం ఫేమ్, కళారత్న, సంగీత నాటక అకాడమీ అవార్డు గ్రహీత మంజుభార్గవి మాదాపూర్‌లోని శిల్పారామం ఎథినిక్ హాల్‌లో 15 రోజుల పాటు వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు సోమవారం తెలిపారు. మే 20 నుంచి కొనసాగుతుందని, ఏడేండ్లు పైబడి, ఆసక్తి కలిగిన వారు 9948078459 నంబర్ ద్వారా సంప్రదించవచ్చన్నారు. నాట్య గురువులు రమణి సిద్ధి, మృత్యుంజయలు అందుబాటులో ఉంటారని, నృత్యంలో మెళకువలను అందించనున్నట్లు తెలిపారు.

ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

బాలానగర్ : అక్రమ నిర్మాణాలను తొలగిస్తున్న అధికారులు

బాలానగర్, మే 20 : కూకట్‌పల్లి ఎమ్మార్వో ఆఫీస్ పరిసర ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌పై వెలసిన అక్రమ నిర్మాణాలను జీహెచ్ ఎంసీ అధికారులు తొలగించారు. మూసాపేట సర్కిల్ జీహెచ్ఎంసీ అధికారులు తమ సిబ్బందితో కలిసి సోమవారం అక్రమ నిర్మాణాలను జేసీబీ సహాయంతో తొలగించారు. ఆక్రమణలతో పాదచారులు, వాహనదారులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఫుట్‌పాత్‌ను ఆక్రమిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

సుచిత్రలో

ఆక్రమణల కూల్చివేత

కుత్బుల్లాపూర్: ట్రాఫిక్ ఇబ్బందులు పెరిగిపోవడంతో స్థానికుల ఫిర్యాదు మేరకు సోమవారం సుచిత్ర చౌరస్తా నుంచి కుత్బుల్లాపూర్ చౌరస్తా వరకు ప్రధానరోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్ ఆక్రమించి ఏర్పాటు చేసిన గుడారాలు, తోపుడుబండ్లు, ఫిక్స్‌డ్ డబ్బాలు, వ్యాపార సముదాయాల బోర్డులు తొలగించారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ ఏసీపీ సాయిబాబా, ట్రాఫిక్ సీఐ డి.నాగేశ్వర్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.